ప్రజాశక్తి

శనివారం 2 నవంబర్ 2024 5 అనంతపురం

ఉరవకొండలో గ్యాస్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

హిందూపురం మార్కెట్‌యార్డులో అమ్మకానికి తెచ్చిన మిర్చి

హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారులు, కమీషన్ ఏజెంట్‌లు ఒక్కటై రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. దోపిడీని అరికట్టాల్సిన అధికారులు కమీషన్ ఏజెంట్లతో కలిసి అన్నదాతలకు అన్యాయం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను అమ్ముకునేందుకు మార్కెట్‌యార్డుకు తీసుకుని వస్తే వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కుమ్మకై వారి రాసిందే ధర... వేసిందే తూకం అన్నట్లు తయారైంది. వేలం పంట ద్వారా పంటను కొనుగోలు చేసే సమయంలో అందరూ కుమ్మకై ధర, సరుకును తక్కువ చూపిస్తున్నారు. అదేమిటని రైతులు అడిగితే కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

వేసిందే తూకం..రాసిందే ధర..!

'పురం' మార్కెట్‌యార్డులో దోపిడీ

వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కుమ్మక్కు

రైతులకు అడుగడుగునా మోసం

ప్రజాశక్తి-హిందూపురం

రైతులు సాగు చేసిన పంటను అమ్మకానికి మార్కెట్‌యార్డుకు తీసుకుని వస్తే గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అందులో భాగంగానే ప్రభుత్వం మార్కెట్‌యార్డులను ఏర్పాటు చేసింది. వేలం పాట, ఈనామ్ తదితర విధనాల్లో పంట కొనుగోళ్లు చేస్తున్నారు. హిందూపురం మార్కెట్‌యార్డులో వేలం పాటద్వారానే పంటను కొనుగోలు చేస్తున్నారు. ఈ సమయంలో వ్యాపారులు కమీషన్ ఏజెంట్లతో కుమ్మకై బహిరంగ వేలం అంటూ వారి చెప్పిన ధరకే పంట అమ్మేలా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు బాగుంటేనే మనకు బాగా ముడులుపు అందుతాయన్న విధంగా హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

అంతా '0'(జీరో) బిజినెస్

బహిరంగ వేలం ద్వారా మిర్చి పంట కొనుగోలు వ్యాపారులు 20 నుంచి 30 శాతం లెక్కలు చూపించి మిగిలిన వ్యాపారాన్ని 0(జీరో) బిజినెస్‌గా చూపిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనల మేరకు 20 కిలోల తూకానికి ఒక కిలో తూకం అదనంగా తీసుకుంటున్నారు. మార్కెట్ నిబంధనల మేరకు రూ.100కు 2శాతం కమీషన్ ఉంటే ఇక్కడ మాత్రం 4శాతం తీసుకుంటున్నారు. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు రైతులకు నగదు అప్పు ఇచ్చింటే ఒక శాతం పెంచి ఐదు శాతం కూడా తీసుకుంటున్నారు. ఇలా హిందూపురం వ్యవసాయ మార్కెట్‌లో దళారులు రాసిందే ధర... వేసిందే తూకం అన్న చందంగా వ్యాపారాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌యార్డులో మిర్చి వ్యాపారం జరుగుతోంది. ఇందులో బ్యాడిగెర రకం బయట మార్కెట్లో కిలోఉండగా రూ.350 ఉండగా, పురం మార్కెట్‌యార్డులో రూ.150కే వేలంలో తీసుకుంటున్నారు. గుంటూరు మిర్చీ బయట మార్కెట్లో రూ.200 నుంచి రూ.250 వరకు ఉంది. దీనిని పురం మార్కెట్లో రూ.120 నుంచి రూ.150 మధ్యన తీసుకుంటున్నారు. స్థానికంగా పండించే మిర్చి బయట కిలో రూ.200 ఉండగా, ఇక్కడ రూ.120 నుంచి రూ.150 మధ్యలో కొనుగోలు చేస్తున్నారు. ఇలా ప్రతి పంటపైనా బయట మార్కెట్‌కు హిందూపురం మార్కెట్‌యార్డులో ధరలో రూ.100కు పైనా వ్యత్యాసం కన్పిస్తోంది. ఇదంతా వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కుమ్మక్కు కావడం, వారికి అధికారులు సహకరించడం వల్ల రైతులు నష్టపోతున్నారు.

మార్కెట్‌లో వేలం నిర్వహిస్తున్న అధికారులు, వ్యాపారులు

ఈ-నామ్ బంద్

ఈ-నామ్ అమలుకు హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంప్యూటర్లతో పాటు ప్రత్యేక సిబ్బంది ఉన్నారు. వారు విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నా కొంత మంది మార్కెట్‌లో పని చేసే అధికారులు కావాలనే దీనిని అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ-నామ్ పూర్తి స్థాయిలో అమలు జరిగితే మార్కెట్ అధికారులకు వచ్చే మాముళ్లు అందవన్న కారణంతో అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది.

కొందరు వ్యాపారులదే హవా

హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో అనాదిగ కొంతమంది మాత్రమే వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్స్ పొందారు. వారు చెప్పిందే మార్కెట్‌లో వేదం. కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కలిసి శాసిస్తే దాన్ని అధికారులు తూచా తప్పకుండా పాటించాల్సిందే. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి పంట కొంటామంటూ రైతులకు కొంత అడ్వాన్స్ రూపంలో మందస్తుగా ఇస్తున్నారు. అడ్వాన్స్ తీసుకున్న రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యాపారులు ఎంత ధర చెబితే అంత ధరకు పంటను అమ్మేయాల్సిన పరిస్థితి ఉంది.

గిట్టుబాటు ధర వస్తే చాలంటున్న రైతులు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-నామ్ కావొచ్చు... బహిరంగ వేలం కావొచ్చు ఏ పద్ధతిన వ్యాపారాలు చేసినా పంటకు గిట్టు బాటు ధర ఇస్తే చాలంటు రైతులు అభిప్రాయ పడుతున్నారు. పంట పండించడానికి పగలూ రాత్రి కష్టపడి కంటికి రెప్పల కాపాడుకొని మార్కెట్‌కు తీసుకొస్తే వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు ఒక్కటై గత వారం తీసుకొన్న సరుకులు అమ్ముడు పోలేదని, ప్రస్తుతం ధరలు ఆమాంతంగా తగ్గాయని మభ్యపెట్టి ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. బయట మిర్చి ధరలు చూస్తే భగభగ మండుతున్నాయి. ఇక్కడ చూస్తే అమాంతంగా తగ్గినాయని, పంట కోసం వెచ్చించిన పెట్టుబడి సైతం మాకు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత గ్యాస్‌సిలిండర్ల పంపిణీ షురూ

పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు అట్టహాసంగా ప్రారంభించారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా సిలిండర్లను అందించారు. పెనుకొండలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బిసి, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొని మహిళలకు సిలిండర్లు అందించారు. అనంతరం ఆమె గ్యాస్ స్టవ్‌పై టీ చేసి తాగారు.

సిలిండర్ పంపిణీ అనంతరం టీ తయారు చేసిన మంత్రి సవిత

వార్త 6లో

కలెక్టరేట్‌లో గన్ మిస్‌ఫైర్

ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

అనంతపురం కలెక్టరేట్లో ప్రమాదశాత్తు గన్‌మిస్‌ఫైర్ అయ్యింది. ఈ ఘటనలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... 1996 బ్యాచ్‌కి చెందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు కలెక్టరేట్‌లోని ట్రెజరీలో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో ఆయన తుపాకీని శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు మిస్ ఫైర్ అయ్యింది. గన్ నుంచి బుల్లెట్ కానిస్టేబుల్ భుజంలోకి దూసుకెళ్లింది. గమనించిన సహచరులు వెంటనే ఆయన్ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం హెడ్‌కానిస్టేబుల్ సుబ్బరాజు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

అస్వస్థతకు గురై అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు

కర్పూరం ఫ్యాక్టరీలో గ్యాస్‌లీక్

ఆరుగురు కార్మికులకు అస్వస్థత

శింగనమల మండలం లోలూరు గ్రామ శివారులో ఉన్న సప్తగిరి క్యాంపస్ ప్రైవేట్ లిమిటెడ్ కర్పూరం ఫ్యాక్టరీలో శుక్రవారం మధ్యాహ్నం గ్యాస్ లీకైంది. ఈ ఘటనలో పామిడికి చెందిన కృష్ణ, ఒరిస్సాకు చెందిన సుహారాయ్, గార్లదిన్నెకు చెందిన హరినాథ్ బాబు, శ్రీకాకుళం లక్ష్మీనారాయణ, అనంతపురం నగరం సాయినగర్ నాగేంద్రప్రసాద్, వడియంపేటకు చెందిన ఓబులేసులో అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరంతా అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వార్త మెయిన్‌లో

వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొ్ట్రేష్ సిఎం చంద్రబాబు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈ నెల 9వ తేదీ విజయవాడలో తలపెట్టిన 'వాలంటీర్ల ఆవేదన' కార్యక్రమం కరపత్రాలను శుక్రవారం పట్టణంలో విడుదల చేశారు. కొట్రేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు కీలకపాత్ర వహించారన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు నేటికీ వాలంటీర్ల విషయంపై ప్రకటన చేయకపోవడం తగదన్నారు. ఈ నెల 9వ తేదీ విజయవాడలో తలపెట్టిన వాలంటీర్ల వేదన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పశువులు రోడ్లపై కనపడకూడదు : కమిషనర్

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని రహదారులు, వీధుల్లో యథేచ్ఛగా తిరుగుతున్న పశువుల యజమానులకు రాయదుర్గం పురపాలక సంఘం శుక్రవారం ఓ ప్రకటనలో హెచ్చరిక జారీ చేసింది. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా యజమానులు తమ పశువులను ఇల్లు, దొడ్లలో ఉంచుకోవాలని సూచిం చారు. గడువు తర్వాత రోడ్లు, వీధుల్లో తిరిగితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. పశువులు వీధుల్లో తిరగడం వల్ల ప్రజలు, వాహనదారులు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసినా మార్పు లేకపోవడంతో ఇకపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తా

అఖిల భారత యాదవ సంఘం నాయకుడు కుబేర్ యాదవ్

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఇకపై సమాజ శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తానని అఖిల భారత యాదవ సంఘం నాయకుడు కుబేర్ యాదవ్ తెలిపారు. నా ఎదుగుదలకు పాత్రికేయులు ఎంతో సహకరించారని, వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. బ్రహ్మసముద్రంలోని తన నివాసంలో గురువారం ఆయన ప్రజలు, పాత్రికేయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాత్రికేయులకు దీపావళి కానుక అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇకపై నా రాజకీయ ప్రస్తావన సమాజ శ్రేయస్సు కోరే ఉంటుందన్నారు. అనంతరం మండలంలోని భైరవానితిప్ప గ్రామం వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. గ్రామానికి చెందిన వడ్డే రాజన్న, పద్మక్క దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమారుడు సంతానం. పెద్ద కూతురు లక్ష్మి(14) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే కుబార్‌యాదవ్ వారింటికి వెళ్లి లక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలకి తల్లిదండ్రులను పరామర్శించి అలాగే అంత్యక్రియలకు రూ. 5వేలు అందజేశారు. ఎమ్మెల్యే అమిలిని సురేంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి కోసం పని చేస్తానని తెలిపారు. ఆయనతో పాటు రాము, ఎంపిటిసి చిత్తయ్య, బెస్త ప్రభు, పోస్టు మారతికుమార్, దోనతిమ్మ, రుద్ర, ఆంజనేయులు, బెస్త రామాంజనేయులు, లింగారెడ్డి, అంజి, బాలరాజు, కార్యకర్తలు, ఉన్నారు.

పాత్రికేయులు, గ్రామస్తులతో కేబేర్ యాదవ్

సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు

ఆపరేటర్ నిర్వాకంపై కార్మిక నేతల ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించడంతోపాటు ఆందోళనలు చేసినా అధికారులు నిర్లక్ష్యం చేయడం బాధాకరమనిమున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 26 మంది కార్మికుల వేతనాల సమస్యను జాయింట్ మీటింగ్ సందర్భంగా కమిషనర్, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా సమస్యలను పరిష్కరించాలని అదనపు కమిషనర్ రామలింగేశ్వర్‌కు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో స్పందించిన అదనపు కమిషనర్ ఈనెల 29న వేతనాలు పడని వారి పని చేసిన మస్టర్, కంప్యూటర్‌లో పొందుపరిచిన వేతనాల బిల్లులను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎఫ్-1 పనిచేసిన మస్టర్‌లో నెల పూర్తిగా పని చేసిన అటెండెన్స్ ఉండగా కంప్యూటర్‌లో వారి వేతనాలను బిల్లును చేర్చే ఆపరేటర్ హర్షవర్ధన్ తప్పిదం చేసినట్లు నిర్ధారించారన్నారు. దీంతో కంపూటర్ ఆపరేటర్‌ను గ్రేటర్ ఆపరేటర్ విధుల నుంచి తొలగించి ఒరిజినల్ పోస్ట్ పారిశుధ్యం కార్మికుడిగా 1వ సర్కిల్‌లో కాలువ తీయడానికి విధులు పంపించాలని ఆదేశించారన్నారు. అయితే కమిషనర్ ఆదేశాలను పెడచెవున పెట్టి కంప్యూటర్ ఆపరేటర్‌ను శుక్రవారం తిరిగి ఆపరేటర్ సీట్లో కూర్చోబెట్టి పని చేయించటంపై కార్మిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ యూనియన్ సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 26 మంది కార్మికుల వేతనాలు పడకుండా కారణమైన కంప్యూటర్ ఆపరేటర్‌ను ఎలా విధుల్లో కొనసాగిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని కంప్యూటర్ ఆపరేటర్‌ను పూర్తిగా విధుల నుంచి తొలగించడంతోపాటు అనుభవం ఉన్నవారిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర అధ్యక్ష, కోశాధికారులు ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, లక్ష్మీనరసింహా రెగ్యులర్ ఉద్యోగుల అధ్యక్షులు ముత్తురాజు, ఆనంద్, కమిటీ లీడర్లు కుళ్లాయప్ప, అంజి, నాగేంద్ర, శ్రీనివాసులు, ప్రభాకర్, ఆదినారాయణ, నాగేంద్ర, కార్తీక్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను ప్రశ్నిస్తున్న కార్మికులు

వజ్రకరూరులో కలెక్టర్ సుడిగాలి పర్యటన

రహదారి పనులను ప్రారంభిస్తున్న కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

వజ్రకరూరు మండలంలో కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ శుక్రవారం సుడిగాలి పర్యటించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్స్ పనులకు భూమి పూజ చేశారు. ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. అనంతరం రాగులపాడు గ్రామపరిధిలోని ఉపాధి హామీ కింద రహదారి పనులను ప్రారంభించారు. వెంకటాంపల్లి పరిధిలో కొండపై ఖండిత కందకాలను తనిఖీ చేశారు. మండలంలో పింఛన్ల పంపిణీని పరిశీలించారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఉపాధి హామీ కింద ఖండిత కందకాలను కొలతల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు. పశువుల పాక నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీమ్‌బాషా, గుంతకల్లు ఆర్డీవో ఎబివిఎస్‌బి శ్రీనివాస్, ఎంపిడిఒ రవిప్రసాద్, తహశీల్దార్ నయాజ్ అహ్మద్, డ్వామా ఏపీడీ శైలజ, ఎస్ఐ ఖాజా హుస్సేన్, ఈవోఆర్డీ దామోదర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నరేష్ కుమార్, ఆర్ఎస్‌డిటి కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్, రాగులపాడు సర్పంచి శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అనంత టాప్

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం వరకు 86.97 శాతం పింఛన్లు పంపిణీ చేసి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలే కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ఉరవకొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 జిల్లా స్థాయి ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో మూడు సిలిండర్లను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తెల్లరేషన్ కార్డుల ద్వారా గ్యాస్ కనెక్షన్ పొందిన అర్హులందరికీ ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకంకు సంబంధించి ఎవరికైనా ఫిర్యాదులు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

4న జాబ్‌మేళా

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మండలంలోని బోరంపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 4 తేదీ నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.వెంకట ప్రతాపరెడ్డి, ప్రిన్సిపల్ వైఎస్.శ్రీధర్‌కుమార్ తెలిపారు. జాబ్‌మేళాను రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్, డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. వారు మాట్లాడుతూ చోళమండల ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ప్రతినిధులు జాబ్‌మేళాలో పాల్గొంటారన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి 27 నుంచి 35 ఏళ్ల మధ్య కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావాలన్నారు. రెజ్యూమ్, విద్యార్హత ధ్రువీకరణపత్రాలు, ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ భారతి-9010965230ని సంప్రదించాలన్నారు.

3 నుంచి డీఎస్సీ ఉచిత కోచింగ్ పున:ప్రారంభం

ప్రజాశక్తి-రాయదుర్గం

ఈ నెల 3వ తేదీ నుంచి డీఎస్సీ ఉచిత కోచింగ్ శిబిరం తిరిగి ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల కోసం గతంలోనే ఉడేగోళం టెక్స్‌టైల్ పార్కులో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. టెట్ పరీక్షల కారణంగా నెల రోజులు పాటు శిక్షణను వాయిదా వేశామన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి శిబిరం పున:ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థులు వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు. శిక్షణ తరగతులు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ ఉంటాయని, మధ్యాహ్నం భోజన వసతి కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు.

నీటి సంఘాల ఓటరు జాబితా ఆవిష్కరణ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలో నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి శుక్రవారం హెచ్ఎల్‌సి డిఇ మద్దిలేటి ఓటరు జాబితాను ఆవిష్కరించారు. ఆ జాబితాను స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రదర్శనకు ఉంచారు. మండలంలో ఏడు సెక్టార్ల పరిధిలో సర్వే నెంబర్లు, రైతుల వివరాలను జాబితాలో పొందుపరిచారు.

పింఛన్ల పంపిణీకి సర్వర్ సమస్య

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయితే సర్వర్ సమస్య తలెత్తడంతో సాయంత్రం 4 గంటల వరకూ వందలాది మంది వృద్ధులు సచివాలయం వద్ద పడిగాపులు కాశారు. సాఫ్ట్‌వేర్ మారడం వల్ల కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేయడానికి సమయం పట్టిందని అధికారులు తెలిపారు.

కలెక్టర్, ఎస్పీలను కలిసిన మాజీ ఎమ్మెల్యే

రాయదుర్గం : మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం అనంతపురంలో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

'సూపర్ సిక్స్'కు కట్టుబడి ఉన్నాం

ప్రజాశక్తి-గుంతకల్లు

ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని బీరప్ప స్వామి ఆలయం వద్ద ఉన్న గుంతకల్లప్ప స్వామి కళ్యాణ మండపంలో దీపం పథకం-2 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందుగా అక్కడే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే మహిళలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అతి త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు మిగిలిన నాలుగు పథకాల అమలుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, మండల తహశీల్దార్ రమాదేవి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఛైర్మన్ కెసి హరి, టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు నారాయణస్వామి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలులో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని 17వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం ఏటా అర్హులైన లబ్ధిదారులకు 3 వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 'తల్లికి వందనం' ద్వారా ప్రతి విద్యార్థికి రూ. 15వేలు అందించేందుకు బాధ్యత వహిస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహశీల్దార్ నాగరాజు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, పద్మజ, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి ఇనాయత్‌బాషా, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ వెంకటేశులు, నాయకులు హనుమంతు, భారతి, సంపత్‌కుమారి, ఉమ, ఇండేన్ గ్యాస్ మేనేజర్ కృష్ణ, బంగిశంకర్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, తహశీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపిడిఒ లక్ష్మీనరసింహ, హిందూపురం పార్లమెంట్ శశాంక్‌చౌదరి, పాపంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా విభాగం లక్ష్మీదేవి, టిడిపి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని పద్మశాలి సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. శుక్రవారం నగరంలోని 10వ డివిజన్‌లో ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత సిలిండర్లను అందజేసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మహోన్నత వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతుల రాజేశ్వరి, మంజునాథ్, వడ్ల భావన, వెంకటలక్ష్మి, పెద్దక్క, అమీదా, మాబున్నీ, సుబ్బరత్న, మేడిశెట్టి లక్ష్మీదేవి, బాగ్యమ్మ, ప్రభావతి, రామలింగమ్మ, కృష్ణవేణి, గోపాల్, నారాయణస్వామి, ఖాజాహుస్సేన్, అంజి, రఘురామయ్య, కుల్వంత్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో నాయకులు

రాయదుర్గంలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

అనంతపురం : అనంతపురం రూరల్, అర్బన్ మండలాల్లో శుక్రవారం దీపం-2 పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు హరికుమార్, మోహన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం నుంచి మంజూరైన ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, వార్డు మెంబర్లు బయన్న, బాబు, రాజశేఖర్, మహిళలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్, మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మదీనా ఎంటర్‌ప్రైజెస్ వద్ద శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఓబులేసు, మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా, వీఆర్వో టి.సురేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు, ఎంకె.చౌదరి, నాయకులు ఎన్.కేశవనాయుడు, కోనంకి కృష్ణ, చికెన్ శీనా, బి.రమేష్, సి.లక్ష్మణ్‌చౌదరి, జనసేన నాయకులు అశ్వనాగప్ప, పాటిల్ సురేష్, చిన్న వెంకటేష్, మదీనా ఎంటర్‌ప్రైజెస్ యజమాని హుస్సేనప్ప, సత్యదేవ భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని నంద్యాల ఓబుళపతి, సుదర్శన్, ఇండియన్ గ్యాస్ యజమాని సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండలంలోని వాసవీ కళ్యాణ మండపంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్ అధ్యక్షతన దీపం-2 పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి షేక్ షఫీ, తహశీల్దార్ షర్మిల, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, ఎంఇఒ మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పుష్పావతి, సర్పంచి రామ్మోహన్‌చౌదరి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, నాయకులు రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు సుధీర్, వన్నూరుస్వామి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు శ్రీధర్,ఎపిఒ సూర్య, ఎపిఎం సురేఖ, సీనియర్ అసిస్టెంట్ శర్మ, మహిళా సంఘ సభ్యులు, నాయకులు వీరాంజనేయులు, సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గుత్తిలో సిలిండర్‌ను పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, నాయకులు



గుంతకల్లులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

యల్లనూరు : మండల కేంద్రంలో దీపం పథకం-2 కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, అధికారులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాజా, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరరావు, ఆర్ఐ నారాయణమ్మ, టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పామిడి : స్థానిక రుచిత ఇండియన్ గ్యాస్ కార్యాలయం వద్ద మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం దీపం-2 పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపిడిఒ తేజోష్ణ, పంచాయతీ సెక్రటరీ గోపాల్, టిడిపి నాయకులు ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవకుమార్, ఆర్‌ఆర్.రమేష్, ముసిలిరెడ్డి, బొమ్మా మోహన్, జనసేన ధను, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలో దీపం పథకం-2 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వసంతబాబు, మండల ప్రత్యేకాధికారి ప్రతాప్‌రెడ్డి, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంపిడిఒ నిర్మలకుమారి, డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, సిఎస్‌డిటి చంద్రకళ, టిడిపి సీనియర్ నాయకులు పిఎల్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, నాయకులు అమ్మలదిన్నె శాలిని, సర్పంచి నాగమునెమ్మ, చిదంబరి దొర, చిదానందనాయుడు, మారుతీనాయుడు, డేగల కృష్ణమూర్తి, అట్టే రామాంజనేయులు, శింగనమల సత్తి మసూద్‌వలి, పుల్లయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : తహశీల్దార్ బాలాజీరాజ్, టిడిపి నాయకుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో దీపం-2 పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ అధినేత కుమార్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో శుక్రవారం దీపం-2 పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, టిడిపి జిల్లా నాయకులు చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి, పంచాయతీ, రెవెన్యూ కాడా అనిల్, అంజి, సోమశేఖర, ప్రభాకర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ మునివేలు అధ్యక్షతన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్, ఈవోఆర్డీ దేవదాస్, అధికారులు, గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ బాబు, టిడిపి నాయకులు కేశవరెడ్డి, బాబు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా దీపావళి కానుకగా మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేసినట్లు తహశీల్దార్ సుమతి, టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తెలిపారు. వారు శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నందకిషోర్, గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ లోకేష్, సర్పంచులు మంజునాథ్, సందీప్‌కుమార్, నాయకులు రాజశేఖర్‌గౌడ్, నాగరాజు, మంజులవన్నూరుస్వామి, మల్లికార్జున, జనార్ధన, లక్ష్మన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎస్‌కెయు విసికి టిఫిన్ సెంటర్ల నిర్వాహకుల వినతి

ఎస్‌కెయు విసికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం : ఎస్‌కెయు ప్రాంగణంలో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులకు న్యాయం చేయాలని సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం ఎస్‌కెయులోని ఛాంబర్‌లో టిఫిన్‌సెంటర్ల నిర్మాకులతో కలిసి విసి అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రాంగణంలో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసుకున్న నిరుపేదలకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని కోరారు. ఆయా టిఫిన్ సెంటర్లలో అనేకమంది నిరుపేద విద్యార్థులు, సిబ్బంది, స్థానికులు ఆహారం తింటున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో టిఫిన్ సెంటర్లను తీసివేస్తే పేదలు ఉపాధి కోల్పోవడంతోపాటు విద్యార్థులు ఆకలితో అలమటించాల్సి వస్తుందన్నారు.కావున పేదలను దృష్టిలో ఉంచుకుని టిఫిన్ సెంటర్లను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, రాముడు, సండే, శివారెడ్డి, శాంతి రాజ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు, వ్యాపారులు ఉన్నారు.

నేడు సిపిఎం మండల మహాసభ

గుత్తి : పట్టణంలోని జెడ్.వీరారెడ్డి భవనంలో శనివారం జరిగే సిపిఎం మండల10వ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.నిర్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల మహాసభలో పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోనూ పార్టీ పునాదిని పెంచుకోవడం, రైతులు, కూలీలు, మహిళలు సమస్యలు పరిష్కారం, కార్మికులు స్థానిక సమస్యలపై చర్చించుకుని తీర్మానాలు చేసుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మహాసభలకు రైతులు వ్యవసాయ కార్మికులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎన్.రేణుక,యు.మల్లికార్జున, ఎం.మల్లేష్, కవిత, రామేశ్వరి మున్ని, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పుట్లూరు : మండల కేంద్రంలోని పెట్రోల్ బొంకు వద్ద ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రికార్డులు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుం విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నార్పలను కరువు మండలంగా ప్రకటించడం హర్షణీయం

నార్పల : తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం నార్పలను కరువు మండలంగా ప్రకటించడం హర్షణీయమని టిడిపి నాయకులు విజయ్‌కుమార్ (ఆకుల బాబు) శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నార్పలలో కరువు పరిస్థితులను గమణించి కరువు మండలంగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వర్షాలు కురవక అప్పులు చేసి.. పంటకు పెట్టుబడి పెట్టి చేతికి రాక తీవ్రంగా నష్టపోయిన మండల రైతాంగాన్ని, కుటుంబ పోషణగా భారంగా మారిన రైతు కూలీలకు విరివిగా ఉపాధి పనులు కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.

మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ ఎన్నిక

బెలుగుప్ప : మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల అసోసియేషన్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ఆగ్రో సెంటర్‌లో ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా గురు శ్రీ ఫర్టిలైజర్స్ యజమాని శివశంకర్, మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర ఆగ్రో సెంటర్ యజమాని కె.హేమనాథ, ఉపాధ్యక్షులుగా వై.లాల్‌స్వామి (బెలుగుప్ప), కార్యదర్శిగా రాజశేఖర్ (గుండ్లపల్లి) సహాయ కార్యదర్శిగా అనిల్‌కుమార్ (గంగవరం), కార్యదర్శిగా డి.ధనంజయ (బెలుగుప్ప), సభ్యులుగా రాము (కాలువపల్లి), అనిల్‌కుమార్ (జీడిపల్లి), ఎర్రిస్వామి (గుండ్లపల్లి), అరుణ్‌కుమార్ (గుండ్లపల్లి), శ్రావణ్‌కుమార్ (గంగవరం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

4న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

నార్పల : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ సీడప్, డిఆర్‌డిఎ సంయుక్తంగా ఈనెల 4వతేదీన మండల కేంద్రం సమీపంలోని ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ దేవిడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ హీల్ మై ఫ్యామిలీ హెల్త్ కేర్ హాజరై టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్నవారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్..90100 39901నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైతులను దగా చేసిన చంద్రబాబు : 'అనంత'

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రైతులు ప్రకృతి చేతిలోనే కాదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల్లోనూ దగాపడ్డారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుంచీ రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే వ్యవసాయం క్రమంగా తగ్గుతోందన్నారు. చంద్రబాబు నిర్వాకం వల్ల వ్యవసాయాన్ని వదిలిపెట్టే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలిపారు. ఖరీఫ్‌లో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. ముంగారులో వేసిన రైతులు మాత్రమే పంటలను నిలుపుకున్నారని.. జూలైలో అసలు పంటలు వేయలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి నేపథ్యంలోనే అనంతపురం జిల్లాలో 7 మండలాలు, సత్యసాయి జిల్లాలో 10 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం భావ్యం కాదన్నారు. తక్షణం ఉమ్మడి అనంతలోని 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. కరువు మండలాలుగా ప్రకటించడం వల్ల ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు ఇతరత్రా ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. కరువు మండలాల ప్రకటన విషయంలో ప్రభుత్వం తీసుకున్న ప్రామాణికాలు రైతులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది జూలైతో పాటు ఆగస్టు 20వ తేదీ వరకు ఎక్కడా వర్షాలు కురవలేదన్నారు. ఆగస్టు చివర్లో వర్షాలు పడ్డాయని చెప్పారు. మొత్తంగా ఖరీఫ్ సీజన్ నాలుగు మాసాలు కలుపుకుని 35 శాతం అధిక వర్షపాతం నమోదైందని అన్నారు. ఇలాంటి తరుణంలో కేవలం 17 మండలాల్లో మాత్రమే కరువు ఉందని ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. ఉమ్మడి అనంతలోని ముగ్గురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటన చేయించి ఇతోధికంగా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం

సిపిఎం నాయకులు బాలరంగయ్య, కృష్ణమూర్తి, రంగారెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాలరంగయ్య, కృష్ణమూర్తి, రంగారెడ్డి చేశారు. శుక్రవారం వజ్రకరూరు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు. ముందుగా సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా గత నాలుగేళ్ల కాలంలో జరిగిన కార్యక్రమాలుపై సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుని తీర్మాణాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతంగాన్ని ఆదుకోవాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఉపాధి హామీ చట్టని సమర్థవంతంగా అమలు చేసి యంత్రాలను నిషేధించి వలసలు నివారించాలని, ఇళ్ల స్థలాలు, సాగు భూములేని పేదలంద సాగుభూమి ఇవ్వాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతలకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో నిరంతరం పోరాటాలు, ఆందోళనలు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విరూపాక్షి, సిద్ధు, సుధాకర్, చాబాల సుధాకర్, పెద్దన్న, చంద్ర, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాలరంగయ్య

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన నాయకులు



మంత్రికి బొకే అందజేస్తున్న మెడికల్ యూనియన్ నాయకులు

ఉరవకొండ : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఎపి మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 143 జీవోను రద్దు చేయాలని, మరణించిన కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని, ఉరవకొండ ప్రభుత్వాసుపత్రితో పాటు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబ, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధేమహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతి, కవిత, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వామపక్ష నాయకులు

'ఉపాధి' అక్రమాలపై సమగ్రంగా విచారించాలి

ఉరవకొండ : ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, రైతుసంఘం నాయకులు సిద్ధప్ప, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నారాయుడు కోరారు. ఈమేరకు శుక్రవారం ఉరవకొండలో పర్యటించిన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి 2023-24లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.79 లక్షల మేరకు అవినీతి చోటు చేసుకుందని సామాజిక తనిఖీలో బయటపడిందన్నారు. అయితే కేవలం రూ.9లక్షలు మాత్రమే రికవరీకి ఆదేశించడంలో ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదన్నారు. వెంటనే సమగ్రంగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు బాధాకరం

బుక్కరాయసముద్రం : ఎమ్మెల్యే బండారు శ్రావణిపై అసత్య ఆరోపణలను మానుకోవాలని ఎస్సీ సెల్ నాయకులు వెంకటాపురం బంగి రాము శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. దళిత మహిళ ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు నియోజకవర్గ ప్రజలు సంతోషించాలన్నారు. అలాకాకుండా అనేక ఆరోపణలు చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో దళిత సంఘాలు ఏకమై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులు, క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు, ఎఐటియూసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు కె.నరసయ్య, ఈశ్వరయ్య నాయకత్వంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లకు 11 నెలలుగా కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి అన్నారు. మరోవైపు మున్సిపల్ అధికారులు మాత్రం రోజూ చెత్త సేకరణ పనులు చేయించుకున్నారన్నారు. వెంటనే వారి జీతాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాశ్వత కార్మికులకు డిఎ, అరియర్స్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. వీరికి సిఐటియు పట్టణ కార్యదర్శులు కసాపురం రమేష్, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసు, ప్రేమ్‌కుమార్, తిమ్మప్ప, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

క్రైస్తవుల సమాధుల తోటను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని జెఎన్‌టియు రోడ్డులో ఉన్న క్రైస్తవుల సమాధుల తోటను ఆహ్లాదంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డితో కలిసి క్రైస్తవుల సమాధుల తోటలో నూతనంగా నిర్మించిన చాపెన్‌ను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సమాధుల తోటను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 2న క్రైస్తవులు పెద్దలకు సంబంధించిన స్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. కావున సమాధుల తోటను శుభ్రం చేయడంతోపాటు తాగునీరు, లైటింగ్, తదితర సౌకర్యాలు కల్పించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, కార్పొరేటర్లు సైపుల్లా, రామాంజనేయులు, కమల్‌భూషణ్, క్రైస్తవుల సమాధుల తోట అధ్యక్షుడు సుందర్‌రావు, కార్యదర్శి జయరాజు, ఫాదర్ జోసెఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENOR CILVIL JUDGE ::GOOTY
H.M.O.P. No:204/2022
Between:
YARRAGOLLAIAH GARI GAMPI REDDY ...PETITIONER
AND
YARRAGOLLAIAH GARI RADHIKA ...RESPONDENT
To,
Yarragollaiah gari Radhika, W/o Yarragollaiah gari Gampi Reddy, D/o Mukka Sambasiva Reddy, R/o Pinnepalli Village, Tadipatri Mandal, Ananthapuramu Dist.
NOTICE TO THE RESPONDENT
పై అర్జీదారుడు తనకు నీతో 17/08/2018వ తేదిన శ్రీరామలింగేశ్వర స్వామి సన్నిధి, లొక్కిగుండం, తుమ్మల పెంట గ్రామము దగ్గర జరిగిన వివాహమును రద్దు చేయవలయునని పై కోర్టులో అర్జీని దాఖలు చేసుకొన్నాడు. కోర్టు వారు సదరు అర్జీని 25/11/2024వ తేదికి వాయిదా వేసినారు. కావున నీవు 25/11/2024వ తేదిన ఉదయం 10:00 గంటలకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును.లేనంతట నీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలుపడమైనది.
G.VIJAYA BHAKAR,
R.RAMANJANEYULU REDDY
ADVOCATES FOR PETITIONER
GOOTY. CELL:9441074591

లోపాలు సవరించాకే ఉద్యోగోన్నతులు చేపట్టాలి : ఎపిటిఎఫ్

అనంతపురం కలెక్టరేట్ : సీనియారిటీ జాబితాలో తప్పులను సవరించాకే పదోన్నతులు చేపట్టాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.ప్రసాద్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియార్టీ లిస్టులో అనేక తప్పులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ అయిన వారు, మరణించిన వారు, బదిలీ అయిన వారి పేర్లు ఇంకా జాబితాలోనే ఉన్నాయన్నారు. వివిధ పోస్టులకు అర్హత సాధించిన వారి వివరాలను ఎస్ఆర్‌లో నమోదు చేసినప్పటికీ సీనియార్టీ లిస్టులో వారి పేర్లు రాలేదన్నారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీల్లో ఉన్న వివిధ పోస్టుల ఖాళీల వివరాలను ఇంతవరకు ప్రకటించలేదన్నారు. వీటితోపాటు అనేక సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని సవరించాకే పదోన్నతులు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్‌వలి, రమణ, జిల్లా నాయకులు కలీముల్లా, ఇందాదు ఉల్లా, నస్రుల్లా, తిప్పేస్వామి, రామ్మూర్తి, హిమగిరి, ప్రసాద్, తదితరలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బెలుగుప్ప : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల పోలీసు శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల స్థాయిలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. మొదటి బహుమతి హర్షవర్ధన్, రెండవ బహుమతి వర్ధన్, మూడవ బహుమతి లావణ్య సాధించినట్లు కరస్పాండెంట్ వి.శ్రీనివాసులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ శివ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ మలేరియా వాధి నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఎంపిడిఒ లక్ష్మీనరసింహ సూచించారు. మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన కురుబ ఓబుళపతికి మలేరియా జ్వరం నిర్ధారణ కావడంతో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య ఆధ్వర్యంలో మలేరియా నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఓబుళపతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. 14 రోజులు తప్పనిసరిగా పూర్తి చికిత్స తీసుకోవాలని సూచించారు. తర్వాత ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సబిహాసుల్తానా ఆదేశాల మేరకు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్తనమూనాలు సేకరించారు. తర్వాత ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యం, స్ప్రేయింగ్ పనులను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలతోపాటు మురుగునీటి కాలువల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి శమీమ్‌తారా, ఆరోగ్య పర్యవేక్షకుడు మధుబాబు, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రీతి, మలేరియా సబ్ యూనిట్ సూపర్‌వైజర్లు నూరుబాషా, శ్రీధర్‌మూర్తి, హెల్త్ అసిస్టెంట్లు శేషగిరి, సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నేరాలు ఘోరాలు

పేకాట జూదరులు అరెస్టు

బెలుగుప్ప : మండల పరిధిలోని రామసాగరం గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న 9మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. రామసాగరం శివారుల్లో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేయడంతోపాటు 8 మోటారు సైకిళ్లు, రూ.1,50, 600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ చోరీ

పుట్లూరు : మండల పరిధిలోని మడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న ఆరుతోటల్లో 9 బోర్ల మోటార్ కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు రైతులు వాపోయారు. గతంలో కూడా కేబుల్ వైర్ దొంగతనాలు జరిగాయి. అప్పుడు దొంగ దొరకడంతో రైతులకు రికవరీ చేసి ఇచ్చారు. తిరిగి చోరీలు మొదలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు వెంటనే స్పందించి దొంగలను పట్టుకుని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

నాటుసారా విక్రేతల అరెస్టు

గుత్తి : మండలంలోని బేతాపల్లి గ్రామా పొలాల్లో శుక్రవారం నాటుసారాను పట్టుకున్నారు. సీఐ బి.వెంకటేశ్వర్లు, ఎస్సై కె.సురేష్ బాబు తెలిపిన వివరాల మేరకు బేతాపల్లి గ్రామానికి చెందిన సి.నాగరాజు,జి.సూరి లు నాటుసారాను తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని వెల్లడించారు.